



## ప్రభుత్వ ఆస్పత్రుల ఆరోగ్యశ్రీ డీఈఓస్ రాష్ట్ర కమిటీ

# ఏకగ్రీవం

## డీఈఓస్ రాష్ట్ర అధ్యక్షులుగా వినయభాస్కర్

వనం నాగయ్య, కెరటం న్యూస్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆసుపత్రుల ఆరోగ్యశ్రీ డీఈవోల సంఘం రాష్ట్ర కమిటీ ఎన్నిక ప్రక్రియ విజయవంతంగా ముగిసింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆసుపత్రుల ఆరోగ్యశ్రీ డీఈవో రాష్ట్ర కమిటీ ని బుధవారం ఖమ్మంలోని ఓ హెూటల్ లో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కే వినయ్ భాస్కర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పనిచేస్తున్న ఆరోగ్యశ్రీ డీఈవోలు అన్ని



జిల్లాల నుంచి ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్యశ్రీ డీఈవోలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. ప్రభుత్వంలోని రాష్ట్ర అధికారులకు డిఈఓల సమస్యలను తీసుకువెళ్లి ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేసుకోవాలని, ఉద్యోగ భద్రత కొరకు ప్రభుత్వానికి విన్నవించాలని, ప్రభుత్వాసుపత్రిలో ఎంతో కష్టపడుతున్న డీఈఓల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కరించుకోవాలని సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీని ఎన్నుకోవడానికి టిఎన్జీవోస్ రాష్ట్ర నాయకులు నందగిరి శ్రీను ఎన్నికల అధికారిగా నియమించుకుని ఎన్నికల నిర్వహించుకోవాలని కమిటీలో తీర్మానం అనంతరం ఎన్నికల అధికారిగా వ్యవహరించిన నందగిరి శ్రీను మాట్లాడుతూ..రాష్ట్ర కమిటీకి ఎవరూ పోటీకి రాకుండా ఒక సెట్ నామినేషన్ వచ్చినందున రాష్ట్ర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి నందగిరి శ్రీను ప్రకటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ అధ్యక్షులుగా ఖమ్మం కు చెందిన వినయభాస్కర్, అసోసియేట్ రాష్ట్ర అధ్యక్షులుగా దుబ్బాకకు చెందిన కె శ్రీహరి, కార్యదర్శిగా భద్రాచలంకు చెందిన జి సుధాకర్, కోశాధికారిగా గద్వాల్ కు చెందిన ఈ సంతోష్, ఉపాధ్యక్షులుగా జనగామకు చెందిన ఎన్ మల్లేష్, మెదక్‌కు చెందిన లావణ్య, సహాయ కార్యదర్శిలుగా వరంగల్‌కు చెందిన బి సతీష్, కరీంనగర్‌కు చెందిన శోభ, ప్రచార కార్యదర్శులుగా కామారెడ్డికి చెందిన బి గౌతమ్, పబ్లిసిటీ సెక్రటరీగా బాన్సువాడకు చెందిన మౌనిక, ఈసీ నంబర్స్ గా ఇమ్రాన్, సాగర్ తదితరులు రాష్ట్ర కమిటీ ఎన్నికయ్యారు, వీరందరికీ ఎన్నికల అధికారిగా వ్యవహరించిన నందగిరి శ్రీను శుభాకాంక్షలు తెలిపారు. డీఈఓల రాష్ట్ర కమిటీ త్వరలోనే జిల్లా కమిటీలను పూర్తిచేసుకోవాలని అభినందించారు. భవిష్యత్తులో ఉద్యోగ భద్రత కొరకు హక్కుల కోసం అందరూ కృషి చేయాలని సూచించారు. సమిష్టిగా ఉద్యోగుల హక్కుల కోసం పనిచేయాలన్నారు.